manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 201 | శుక్రవారం | 17.01.2025

# లై డిటెక్టర్‌కు..

## నేను రెడీ.. నువ్వు రెడీనా?

- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సవాల్

- రాజకీయ కక్షతోనే కేసు పెట్టారు
- ఈడీ, ఏసీబీ ఒకేరకమైన ప్రశ్నలు
- అవన్నీ రేవంత్ రెడ్డివే..

మన చౌరాస్తా, హైదరాబాద్ ప్రతినిధి :

తెలంగాణలో మళ్లీ సవాళ్లపర్వం మొదలైంది. లై డిటెక్టర్ టెస్టుకు నేను రెడీ.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా? అంటూ మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. అయితే ఫార్ములా-ఈ కేసులో మనీలాండరింగ్ అభియోగాలపై విచారణను ఎదుర్కొంటున్న కేటీఆర్.. సీఎంను సవాల్ చేయడమేంటని కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈడీ మాజీ మంత్రి కేటీఆర్‌ను గురువారం ఏడుగంటల పాటు ప్రశ్నించింది. ఫార్ములా-ఈ కేసులో మనీలాండరింగ్ అభియోగాలపై కూపీ లాగింది. కానీ.. ఈడీ, ఏసీబీ ఒకేరకమైన ప్రశ్నలు అడిగాయని, అడిగిన సమాచారమంతా ఇచ్చానని కేటీఆర్ మీడియాకు చెప్పారు. ఇది రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదు అన్నారు. లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమేనా అని సీఎం రేవంత్‌కి సవాల్ విసిరారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసులో ఈడీ విచారణకు హాజరైన అనంతరం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఏసీబీ అడిగిన ప్రశ్నలనే ఈడీ అధికారులు అడిగారన్నారు. ఏసీబీ, ఈడీ అడిగిన క్వశ్చనరీ సీఎం రేవంత్ రెడ్డిదేనని ఆరోపించారు. రేవంత్‌పై ఏసీబీ, ఈడీ కేసులు ఉన్నాయి కాబట్టి అవే దర్యాప్తు సంస్థలతో తనపై కేసులు బనాయించారని విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఉన్న కేసులపై తన మీద నమోదైన కేసులపై లై డిటెక్టర్ టెస్టు చేస్తే నిగ్గుతేలుతుందన్నారు. న్యాయమూర్తి ముందు లైడిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్నారు. సీఎం రేవంత్ సిద్ధమా అని సవాల్ విసిరారు. కేటీఆర్ సవాల్‌కు కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ నేతలు. ఏసీబీ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న కేటీఆర్ ముఖ్యమంత్రిని సవాల్ చేయడం ఏంటని ప్రశ్నించారు. పరిధి దాటి మాట్లాడటం సరికాదన్నారు. ఇదిలావుంటే, ఈడీ విచారణ నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. బీఆర్ఎస్ కార్యకర్తలు ముట్టడించే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో గాంధీ భవన్ దగ్గర భారీ బందోబస్తు చేపట్టింది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం దగ్గర కూడా భద్రత కట్టుదిట్టం చేశారు.






## టీచర్ల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

2

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



## డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండాలి

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## బీజీ రాజ్యం కోసం పోరాటం చేద్దాం

3

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్

General News



# డాక్టర్లు రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలి

- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**
- **సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**



**పాలకుర్తి, మన చౌరాస్తా :** ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా తగు ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఓపీ బ్లాక్ ను పరిశీలించి, సేవలను మరింతగా పెంచాలన్నారు. రిజిస్టర్లను తనిఖీ చేసి, సరైన విధంగా నిర్వహించాలన్నారు. రోగులకు వైద్యులు, నర్సులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. సక్రమంగా టెస్టులు నిర్వహించాలని, చికిత్స, మందులు సమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. అందరూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అలసత్వం వహించరా దన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆరోగ్య కేంద్రంలో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా?అని ఆరా తీశారు. రోగులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, మందులు సరిగా వేసుకోవాలని, జబ్బు పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదన్నారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

- **జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి**

**కొమురవెల్లి, మనచౌరాస్తా :** కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో చెరుకు రమణారెడ్డి నిర్వహించిన జనగామ నియోజకవర్గ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు మానసికఉల్లాసాని, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని, ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు దోహదపడతాయని, యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలు సహకరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో చేర్యాల సిఐ ఎల్. శ్రీను, కొమరవెల్లి ఎస్ఐ ఎల్. రాజు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, దాసరి కళావతి, చెరుకు సుమలత తదితరులు పాల్గొన్నారు.



# జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి గారి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి గారి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీదాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.




# టీచర్ల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

- **గురుకులాల ప్రిన్సిపాల్స్, సమీక్షలో మంత్రి సీతక్క**

**హైదరాబాద్, మన చౌరాస్తా :** విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తు అని వారి భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని మంత్రి సీతక్క అన్నారు. గురుకులాల ప్రిన్సిపాల్స్, సిబ్బందితో మంత్రి సీతక్క సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి విద్యా సంవత్సరంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. గురుకులాల్లో పదేళ్లుగా పాతుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తున్నామని అన్నారు. తోటమాలి మొక్కలను ఎలా జాగ్రత్తగా సంరక్షిస్తారో.. అదే రకంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తొలి ప్రధాని నెహ్రూ చెప్పిన మాటల్ని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని అన్నారు. తాను ములుగులో ఎస్టీ గర్ల్స్ హాస్టల్లో నాలుగు నుంచి పదో తరగతి వరకు చదువుకున్నానని చెప్పారు. ఎల్ఎల్బి, ఎల్ఎల్ఎం, పీహెచ్డీ పూర్తి చేశానని అన్నారు. హాస్టల్లో అందించే ఫుడ్ సొంత కుటుంబాన్ని గుర్తు చేయాలన్నారు. పిల్లలను ప్రయోజకులను చేయాలన్నారు. కొన్ని చోట్ల కలుషిత ఆహార ఘటనలు వెలుగుచూస్తున్నాయని, కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు దురదృష్టకర ఘటనల మీద రాజకీయం చేయడం శోచనీయం అన్నారు. పేరెంట్స్ తర్వాత ప్రిన్సిపల్సే పిల్లల బాధ్యత తీసుకోవాలన్నారు. మానవత్వాన్ని మేళవించి బోధిస్తే విద్యార్థులు సక్సెస్ అవుతారని అన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. స్నేహపూర్వక వాతావరణం లో పిల్లల జీవితాలను తీర్చిదిద్దాలన్నారు. టీచర్లతో విద్యార్థుల కాళ్లు మొక్కించడం ఏం సంస్కృతి అని.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఉపాధ్యాయులు అంతా ఏకమై ఖండించాలన్నారు. కలుషిత ఆహార ఘటనలపై ప్రభుత్వ సీరియస్ గా ఉందని అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందన్నారు. గురుకులల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలన్నారు.

Local News

# బీసీ రాజ్యం కోసం పోరాడుదాం..

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్



**హనుమకొండ , మన చౌరాస్తా :** రెడ్డి రాజ్యం పడకోడదాం.. బీసీ రాజ్యం నిలబెడదామంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని హరిత హోటల్ లో గురువారం కేఏ పాల్ ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ప్రజా శాంతి పార్టీ లో చేరండి 100రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. సదాశివ పేటను అభివృద్ధి చేసినట్టు వరంగల్ ను అభివృద్ధి చేస్తానని అన్నారు. అవసరం ఐతే కేసీఆర్ తో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తా, సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని అన్నారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టిన వారిపై సీబీఐ తో విచారణ చేపించి సొమ్మును ప్రజలకు పంచుతానని అన్నారు. కడియం శ్రీహరి నియోజక వర్గ అభివృద్ధి ని పట్టించుకోవడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన టాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారని ఆరోపించారు. రెడ్ల పార్టీలల్లోని బీసీ లు బైటకు రండని ఆయన పిలుపునిచ్చారు. మోడీని ఢీ కొట్టే సత్తా తనకు తప్పు ఎవరు లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సి, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయరని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక అదానికి కట్టపెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పు పెరుగుతుందని అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ, మన చౌరాస్తా :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ కి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రోడ్డు సేఫ్టీకి తీసుకోనున్న ముందస్తు చర్యల వివరాలను గురించి వెల్లడిరచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్ధి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల శాఖ గుడిపాడు జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాలి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేపల్లి చర్చి సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యుత్తు లైట్లు వెలిగే విధంగా చర్యలు చేపట్టండి. రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి. బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాలంటీర్లు లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విదంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజురోజుకు వాహనాల వినయోగం పెరుగుతున్నందున అదేస్థాయిలో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని. ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని గోల్డెన్ అవర్ గురించి తెలియాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి అమలు చేయడంలో అన్ని శాఖల బాధ్యత ఉంటుందని, రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. సమావేశంలో గ్రేటర్‌వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డి.సి.పి సలిమా, ఆర్అండ్‌బి ఇఇ సురేష్, ట్రాన్స్‌పోర్టు, ఆర్.అండ్.బి, పోలీసు శాఖల, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీ, కారు ఢీ : 15 మందికి గాయాలు

**ములుగు , మన చౌరాస్తా :** వెంకటాపూర్ (మం) లింగాపూర్ క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మేడారం వెళ్ళి వస్తున్న అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనాన్ని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాలీ వాహనంలో ప్రయాణిస్తున్న మహబూబాబాద్ కు చెందిన 15 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని హుటాహుటిన 108లో ములుగు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వీరికి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులది మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామంగా తెలిసింది.

## కోలాహాలంగా నగర సంకీర్తన

**ఖమ్మం, మన చౌరాస్తా :** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడు బాజుమల్లాయిగూడెం కోదండరామాలయంలో అఖండ హరే రామ నామ సప్తాహంలో భాగంగా ఆరో రోజు కోలాహాలంగా నగర సంకీర్తన కార్యక్రమం భక్తుల ఆనందోత్సవాల నడుమ కోలాహాలంగా నిర్వహించారు. భక్తులు గ్రామ ప్రజలు ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ కోలాటాలతో చిన్న పెద్ద తేడా లేకుండా రామనామామృతంలో భక్తజన సందోహంతో తెలారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న మెదక్ ఎంపీ

**సిద్దిపేట, మన చౌరాస్తా :** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సిద్దిపేట పట్టణములోనీ ఎన్ఎస్వి బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజానికి తెలంగాణ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మోడీ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సేవా కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహిస్తామన్నారు.



## డైక్ ను పరిశీలించిన డీఐవో

**వరంగల్ , మన చౌరాస్తా :** డిస్ట్రిక్ట్ ఇమినైజేషన్ అధికారి డాక్టర్.ఐ .ప్రకాష్ డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను సందర్శించారు. డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ... శారీరక మానసిక బుద్ధి మాంద్యం, చెవిటి ,మూగ ,దంత వ్యాధులపై పలు సూచనలు చేశారు. అక్కడ అందించే సేవల పై సెంటర్ సిబ్బందికి పలు సూచనలు , సలహాలు ఇచ్చారు. సెంటర్ అందించే పలు సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పలు ఆరోగ్య శిబిరాల ద్వారా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పేద , మధ్య తరగతి మానసిక ఇంటలెక్చువల్ డిజేబులిటీ గల రోగులకు, ప్రజలకు అందించే సేవలో మరింత ముందు ఉండి మెడికల్ క్యాంపుల ద్వారా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అందించాలన్నారు. అన్ని రకాల రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ పీడియాట్రిషన్ డాక్టర్. మంజుల నాయక్ , డెంటల్ సర్జన్ డాక్టర్ శ్రీ లక్ష్మి , డైక్ మేనేజర్ మెరుగు అనిల్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ పవన్ కుమార్ , సైకాలజిస్ట్ ప్రశాంత్ , డెంటల్ టెక్నీషియన్ నూర సంపత్ కుమార్, స్టాఫ్ నర్స్ హేమ, ఆడియాలజిస్ట్ వనజ, ల్యాబ్ టెక్నీషియన్ మాధవి, స్పెషల్ ఎడ్యుకేటర్ రమేష్, సోషల్ వర్కర్ లావణ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన అధ్యాపక బృందం

**ఆసిఫాబాద్, మన చౌరాస్తా :** బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్తో భేటీ అయ్యారు. ప్రభుత్వం పిఏం ఉషా కింద కళాశాలకు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతో పనులు సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల సౌకర్యాలు, విద్యార్థుల చదువుల అంశంపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పనులు తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రిన్సిపల్ బుచ్చయ్య తదితరులు ఉన్నారు.



# 'డియర్ కృష్ణ'.. రూ.10 వేల ఆఫర్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్ పై రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'డియర్ కృష్ణ'. ఈ చిత్ర ట్రైలర్‌ను తాజాగా రైటర్, డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా విడుదల చేశారు. పీఎన్ బలరామ్ రచయిత, నిర్మాతగా, దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్షయ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్ని దోచుకున్న మమిత బైజు కీలక పాత్రలో నటిస్తుండగా, ఐశ్వర్య మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సందర్భంగా రచయిత విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ,'ట్రైలర్ చాలా బాగుంది. ఇందులోని ప్రతి షాట్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'ప్రేమలు' హీరోయిన్ మమతా బైజు నటించడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా కచ్చితంగా ఘన విజయం సాధించాలి' అని తెలిపారు. 'వినూత్నమైన కథతో, వినూత్నమైన రీతిలో ప్రమోషన్స్ చేయడం నచ్చింది. రియల్ ఇన్సిడెన్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించడం మెచ్చుకోదగ్గ విషయం. మలయాళంతో పాటు తెలుగులో ఒకేసారి ఈసినిమా విడుదల కానుంది' అని నటుడు శ్రీకాంత్ అన్నారు. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్‌ను ఎంపిక చేసి, ఆ టికెట్ కొనవారికి రూ.10,000 క్యాష్ బ్యాక్ కింద బహుమతిగా అందించనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.